Visit us @ http://epaper.suryaa.com
సూర్య
www.suryaa.com
నిజామాబాద్
కామారెడ్డి
గురువారం, 25
జూలై 2024, పేజీలు : 04

విలేకరులు కావలెను.
17 సంవత్సరాలుగా పాఠకుల మన్ననలు పొందుతున్న సూర్య దిన పత్రికలో పని చేయుటకు నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల వారీగా నిజాయితీ, నిబద్ధత కలిగిన విలేకరులు కావలెను.
సంప్రదించండి....
72070 10600
98491 10524
www.suryaakmrnzb@gmail.com

# విద్యుత్ షాక్ తో రైతు మృతి...

## కేసు నమోదు

బిచ్కుంద, జూలై 24, సూర్య మేజర్ న్యూస్



బిచ్కుంద మండల పరిధిలోని రాజాపూర్ గ్రామంలో పొలంలో నాటు వేస్తున్న క్రమంలో విద్యుత్ షాక్ కు గురై మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే రాజాపూర్ గ్రామస్తుడైన కొత్త రాములు అనే వ్యక్తి 23.07.2024 న మధ్యాహ్నం 2:30 గంటలకు ఆతని పొలంలో నాటు వేస్తుండగా, అతని పొలం మధ్యలో క్రింద పడి ఉన్నా స్టార్టర్ ను మరియూ బోర్ మోటర్ ను కలిపే కేబుల్ వైర్ ను, ఆ వైర్ ముందే తెగి ఉందన్న విషయం గమనించక దానిని తన చేతితో పట్టుకొని పొలం గట్టుపై వేద్దామనే క్రమంలో ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి చనిపోయినట్లు మృతుని భార్య సుజాత బిచ్కుంద పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపనున్నట్లు బిచ్కుంద ఎస్సై మోహన్ రెడ్డి తెలిపారు.

# ప్రజలారా.! నేను మీ గ్రామీణ ప్రాంత రహదారిని.

# నన్ను కాపాడుకోండి.

## కేజ్ విల్ ట్రాక్టర్స్ ధాటికి తట్టుకోలేక .................

## తమ గోడు వెళ్లబోసుకుంటున్న గ్రామీణ రహదారులు....




ఎల్లారెడ్డి, జూలై 24, సూర్య మేజర్ న్యూస్

నేను, మీ గ్రామీణ రహదారిని. గుర్తు పట్టారా...! ప్రస్తుతం వర్షాలు కురిసి వ్యవసాయ పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నేనే నా ఆత్మఘోషను మీకు విన్నవించాలని మీ ముందుకు వచ్చాను. మీరు పన్నుల రూపంలో చెల్లించే ప్రతి రూపాయి, వసూలైన ప్రజాధనంతో, మంజూరైన నిధులతో నన్ను నిర్మించారు. ఇంత కాలం గుంతలమయంగా ప్రమాదకరంగా ఉన్న నన్ను వచ్చి పోయే వారు తిట్టుకుంటుంటే నాలో నేనే కుమిలి పోయాను. నాయకులకు, అధికారులకు నా గోడు వెళ్లబోసుకున్నాను. నా పోరు పడలేక ప్రస్తుతం నాకు

# రైతు బీమాకై పేర్లు నమోదు చేసుకోవాలి

గాంధారి, జూలై 24, సూర్య మేజర్ న్యూస్.




అర్హులైన రైతులందరూ రైతు బీమా కొరకు తమతమ పేర్లను నమోదు చేసుకోవాలని గాంధారి వ్యవసాయ అధికారి నగేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంవత్సరం జూన్ నెలాకరు లోపు పట్టాదారు పాసుబుక్ పొంది 18 నుండి 59 సంవత్సరాల మధ్య వయస్సు వారు రైతు బీమా కు అర్హులని ఆయన తెలిపారు. అలాగే కొత్తగా పాసుబుక్ పొందిన రైతులు, ఇప్పటివరకు రైతు బీమా నమోదు చేయని రైతులు తమతమ పాసుబుక్, ఆధార్ కార్డు, నామిని పేరు, నామిని ఆధార్ కార్డు తీసుకోని ఆయా గ్రామాల సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి రైతు వేదికలో అందజేసి తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

# జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాలకు చెక్.

## ఎంవిఐ వివేకానంద రెడ్డి




ఆర్మూర్ ప్రతినిధి, జూలై 24, సూర్య మేజర్ న్యూస్.

డ్రైవర్లు వాహనాలు నడుపుతున్న సమయంలో తగిన జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని ఆర్మూర్ ఎంవిఐ వివేకానంద రెడ్డి అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని ఆర్టీసీ డిపోలో బుధవారం ప్రమాద రహిత వారోత్సవాల సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వాహనాలు నడిపేవారు ఏకాగ్రత కలిగి ఉండాలని సూచించారు. సురక్షితమైన ప్రయాణం ద్వారా అటు ప్రయాణికులు ఇటు ఆర్టీసీ ఉద్యోగుల కుటుంబాలు సంతోషంగా ఉంటాయన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించడం ఎంతో సురక్షితమని చెప్పారు. ఆర్మూర్ కు ప్రమాద రహిత డిపో గా మంచి గుర్తింపు ఉందన్నారు. ఆర్టీసీ డిపో మేనేజర్ రవికుమార్ మాట్లాడుతూ ఈనెల 24 నుండి 30వ తేదీ వరకు జరిగే ప్రమాద రహిత వారోత్సవాల్లో ప్రతిరోజు ఒక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. విధి నిర్వహణలో ప్రమాదాలు చేయని డ్రైవర్లకు అవార్డులు అందించి ప్రోత్సహిస్తామన్నారు. అదేవిధంగా కార్మికులకు ఆత్మస్థైర్యం నింపి అవగాహన కల్పిస్తామన్నారు. ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లోని ప్రయాణించే విధంగా వివిధ కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు. అనంతరం ప్రమాద రహిత డ్రైవర్లకు అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ మాస్టర్ గంగా కిషన్, ఎస్ టి ఐ పారు, సిబ్బంది డివిఎన్ చక్రవర్తి, నరసింహులు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలారా.! నేను మీ గ్రామీణ ప్రాంత రహదారిని.

# నన్ను కాపాడుకోండి.





ఒక కొత్త రూపు కల్పించారు. దీంతో పచ్చటి పంట పొలాల మధ్య నుంచి రయ్యిమని దూసుకువెళ్లే వాహనాలను చూసి మెరుగైన రవాణా సేవలు అందిస్తున్నానని నాలో నేను మురిసి పోతున్నా. ఇలా పది కాలాల పాటు గ్రామీణ ప్రాంత ప్రజలకు రవాణా సదుపాయం కల్పించడానికి నన్ను ఇలా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. కాగా ట్రాక్టర్లు దమ్ము చక్రాలతో( క్రేజ్ విల్) వెళ్తుంటే నా గుండె తరుక్కుపోతోంది. ఏన్నో ఏళ్లపాటు సేవలు అందించాల్సిన గ్రామీణ రహదారి నీ ఇనుప చక్రాల చారలతో నన్ను నా శరీరాన్ని గాయ పరుస్తున్నారు. గుంతల మయంగా మారి కొద్ది రోజులకే మళ్లీ ప్రజల నుంచి తిట్లు, శాపనార్థాలు ఎదుర్కొంటున్నా. గుంతల వల్ల ప్రమాదాలు జరిగినప్పుడు నా ప్రాణం విలవిల్లాడుతుంది. యథేచ్ఛగా దమ్ము చక్రాలతో నాపై నుంచి పంట పొలాల్లోకి వెళ్తున్నారు. ఇనుప చక్రాలకు రబ్బరు పట్టీలు వేసుకుంటే మీరు ఎలా వెళ్లినా నాకు అభ్యంతరం లేదు. ఇవేమీ పాటించకుండా కొందరు దమ్ము చక్రాలతో నేరుగా ట్రాక్టర్లు నడపడంతో కొద్ది రోజులకే రహదారి ఐన నేను చిధ్రమవుతున్నాను. నన్ను కాపాడుకునే సామాజిక బాధ్యత మీదే. నా ఆత్మ ఘోషను అర్థం చేసుకుని నన్ను పరిరక్షించుకునేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములవుతారని నాకోరిక. నన్ను కెజ్ విల్ ట్రాక్టర్ ల బారి నుండి కాపాడండి.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి



**బాల్కొండ, జూలై 24, సూర్య మేజర్ న్యూస్**

బాల్కొండ నియోజకవర్గంలోని భీమ్‌గల్ మండలం సికింద్రాపూర్ పెద్దమ్మ కాడి తండా గ్రామాన్ని ట్రైనింగ్ కలెక్టర్ సాంకేతి కుమార్ సందర్శించారు. ఇందులో భాగంగా ఐకెపి మహిళలు ట్రైనింగ్ కలెక్టర్ ను సన్మానించి పూలబోకేతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ట్రైనింగ్ కలెక్టర్ సాంకేతి కుమార్ గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనుల గురించి చర్చించారు. ఐకెపి మహిళ సంఘాలు చేపడుతున్న ఆదాయ అభివృద్ధి కార్యక్రమాల గురించి మాట్లాడారు. మహిళా సంఘాలు ఆర్థి కంగా బిజినెస్ చేసుకొని వ్యవసాయ రంగంలో,సామాజిక రంగంలో డబ్బులను వినియోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. మహిళా సంఘాలు చేస్తున్న పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్ఆర్ ఈజీఎస్ పనుల్లో భాగంగా డంపింగ్ యార్డ్, నర్సరీ పనులను పరిశీలించారు. గ్రామంలో యువ కులతో, రైతులతో పాటు గ్రామని సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సంతోష్ కుమార్, ఏపిఎం రవీందర్, సీనియర్ సిసి పురస్తూ నరేష్, ఎంపీఓలు గంగ మోహన్, దావీద్, సెక్రెటరీ మాధవి, టెక్నికల్ అసిస్టెంట్ రమేష్, రత్నాకర్,మహిళా సంఘాలు సభ్యులు, రైతులు, మాజీ సర్పంచ్ రమేష్ పాల్గొన్నారు.

# అఖిల భారత అయ్యప్ప ధర్మ ప్రచార కమిటీ ఎన్నిక.



**బీర్కూర్, జూలై 24, సూర్య మేజర్ న్యూస్**

బీర్కూర్ మండల కేంద్రంలో బుధవారం రోజు అఖిల భారత అయ్యప్ప ధర్మ ప్రచార కమిటీ నీ రాష్ట్ర ఎన్నికల అధికారి నిజామాబాద్ పోతుగంటి గంగాధర్ గురుస్వామి, జాతీయ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ హన్మకొండ కు చెందిన డి భాస్కర్ పర్యవేక్షణలో జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కామారెడ్డి జిల్లా కమిటీ అధ్యక్షుడిగా కొర్రీ సుధాకర్ యాదవ్ బీర్కూర్, ఉపాధ్యక్షులుగా కే గంగాధర్ కిష్టాపూర్, ప్రధాన కార్యదర్శిగా జి సుభాష్ బీర్కూర్, కార్యదర్శిగా కె వినోద్ కుమార్ దోమకొండ, కోశాధికారిగా కామిల్లి కృష్ణ గాంధారి, ఈసీ మెంబర్లుగా ఏ మాధప్ప బీర్కూర్, కర్క సిద్దు కిష్టాపూర్, మల్లేష్ రాజుల పటేల్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## మండల పరిషత్

# అధికారిగా బాధ్యతలు స్వీకరణ.

**బీర్కూర్, జూలై 24, సూర్య మేజర్ న్యూస్**

బీర్కూర్ మండల పరిషత్ అధికారిగా బుధవారం మెహబూబ్ భాధ్యతలు తీసుకోవడం జరిగింది. ఇక్కడ ఉన్నటువంటి గత అధికారి అనిత నిజాంసాగర్ కు బదిలీపై వెళ్లడంతో బీర్కూర్ మండలానికి మహబూబ్ బదిలీపై వచ్చారు. ఈయన గతంలో బిచ్కుంద మండలంలో విధులు నిర్వహించి బదిలీపై రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ భాను ప్రకాష్, పంచాయతీ కార్యదర్శులు ప్రవీణ్ కుమార్, కృష్ణకుమారి, మోహన్, నవీన్, జూనియర్ అసిస్టెంట్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## కన్న తండ్రిని

# హత్య చేసిన కొడుకుకు జీవితఖైదు.

**- రూ.20 వేల జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు**

**- జిల్లా ఎస్పీ సింధు శర్మ**

**కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జూలై 24**



కన్నతండ్రిని హత్య చేసిన కేసులో కొడుకుకు జీవిత ఖైదుతో పాటు రూ.20 వేల జరిమానా విధిస్తూ బుధవారం కామారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి.హెచ్.విఆర్. ఆర్. వర ప్రసాద్ తీర్పు ఇచ్చినట్లు కామారెడ్డి జిల్లా ఎస్పీ సింధూశర్మ ఒక ప్రకటనలో తెలిపారు. 2021 మార్చ్ 9 న తండ్రితో కలిసి బ్యాంకులో ఉన్న లోన్ గురించి కామారెడ్డి వెళ్తామని చెప్పి తన బైక్పై ఎక్కించుకొని ఉగ్రవాయి శివారుకు రాగనే ఇంద్రసేనారెడ్డి పోలం దగ్గర బుక్యా హూసెన్ తన తండ్రి భూక్య పరీరాను కొట్టి ఉరివేసిన్నట్లు మృతుని తమ్ముని కొడుకు బుజ్యా హారీన్ పిర్యాదు మేరకు దేవునిపల్లి పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరిపారు. విచారణలో మృతుని తమ్ముని కుమారులను, కూతురిని, గ్రామస్తులను విచారించి నేరస్తుడైన నృతిడి కుమారుడు బుజ్యా బాషాను దేవునిపల్లి పోలీసులు అరేస్ట్ చేశారు. భూక్య ప్రకీడాకు అతని కుమారుడు బుఖ్య భాష హత్య చేయడంతో ఈ విషయంలో నేరస్తుడైన బుజ్యా బాషాను కొర్టులో అభియోగపత్రం వేశారు. కేసులో సాక్షులను విచారించి సాక్ష్యాధారాలను పరిశీలించి కేసు రుజువు కావడం జరిగిందని జిల్లా న్యాయమూర్తి డాక్టర్ సి.హెచ్.వి.ఆర్.ఆర్ వరప్రసాద్ బుధవారం తీర్పునిచ్చారు. నిందితునికి జీవిత ఖైదుతో పాటు రూ.20 వేల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చినట్లు ఎస్పీ వివరించారు. ఈ కేసును సరైన పద్దతిలో విచారణ చేసిన సీఐ చంద్రశేఖర్రెడ్డి పోలీసుల తరుపున వాదనలు వినిపించిన పీపీ. రాజుగోపాల్ గౌర్ కోర్టులో సాక్ష్యులను ప్రవేశపెట్టిన ప్రస్తుత సీఐ రామర్, ప్రస్తుత ఎస్సై రాజు, కోర్టు కానిస్టేబుల్ బాలకృష్ణ, దేవిచండ్లను జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలను మోసం చేస్తుంది.

### జిల్లా మోర్చ అధ్యక్షురాలు పంచరెడ్డి ప్రవలిక

మాక్లూర్, సూర్య మేజర్ న్యూస్, జూలై 24



కాంగ్రెస్ పార్టీ ఆరు హామీలను నమ్మి ఓటేస్తే ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా తెలంగాణ ప్రజలను మోసం చేస్తుందని జిల్లా మొర్చ అధ్యక్షురాలు పంచారెడ్డి ప్రవలిక అన్నారు.మాక్లూర్ మండల కార్యవర్గ సమావేశం మామిడిపల్లి గ్రామంలో బీజేపి మండల అధ్యక్షుడు సురేశ్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహిళ మోర్చా జిల్లా అధ్యక్షురాలు పంచరెడ్డీ ప్రవలిక హాజరయ్యారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు నాయకులు,కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సంతోష్,నాయకులు అనిల్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో ఘనంగా గ్రామ దేవతల ప్రత్యేక పూజలు

కమ్మర్పల్లి, సూర్య మేజర్ న్యూస్, జూలై 24



నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్పల్లి మండలంలోని హాసకొత్తూర్ గ్రామంలో ఈ రోజు గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గ్రామ మహాలక్ష్మమ్మ, గ్రామ పోచవ్వ పండుగలో భాగంగా పాడి పంటలు బాగా పండలని వర్షాలు కురవాలని, గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని గ్రామ దేవతలను ప్రత్యేక పూజలు చేసి తరువాత గంగపుత్రులు వలగొడుగుతో ఊరేగింపు తీయడం జరిగింది. గ్రామంలోని ప్రతి కుటుంబం వన భోజనాలకు వెళ్లడం కూడా జరుగుతుంది.. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కోమ్ముల రజినీకాంత్, సెక్రెటరీ కుందారం శ్రావణ్, ఉపాధ్యక్షులు రాజుల చిన్న బాబయ్య, క్యాషియర్ రాధారపు నర్సయ్య, రైటర్ పెద్ది ధన్ రాజ్, ఖాతాదారు కొమ్రే అంజీ, సభ్యులు లింబద్రి, ఆదర్శ్, గణేష్,భారత్, వినయ్, ఉదయ్, కృష్ణ, రాజేష్, సాయన్న, శ్రీను, రవితేజ, చైతన్య, శివప్రసాద్, సురేష్, చిన్న గౌడ్, ఈశ్వర్, నర్సయ్య, మరియు గ్రామానికి సంబంధిత పాడి పశులను ప్రజలను ఆరోగ్యంగా కాపాడే బద్దోళ్ళు ద్యావతి లింగం, కుకునూర్ రాజారామ్ తదితరులు పాల్గొన్నారు.

## పి డి ఎస్ యు రాష్ట్ర నాయకులను

# వెంటనే విడుదల చేయాలని డిమాండ్




కామారెడ్డి జిల్లా ప్రతినిధి

జూలై 24, సూర్య మేజర్ న్యూస్

ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు) ఆధ్వర్యంలో పత్రిక ప్రకటన విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్ యు రాష్ట్ర నాయకులు, కామారెడ్డి జిల్లా ఇంచార్జ్ ఎన్. బాల్ రాజ్ మాట్లాడుతూ., తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు నిన్నటి (23-7-2024) నుండి ప్రారంభమైన సందర్భంగా, ఈ అసెంబ్లీ సమావేశాలలోనే విద్యారంగానికి 30% శాతం నిధులు కేటాయించాలని, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నటువంటి పిడిఎస్ యు నాయకత్వంపై అర్ధరాత్రి ఆకారణంగా ఇండ్లపై, రూములపై దాడి చేసి, ఇండ్లలోకి చొరబడి, ఎంత చెప్పినా వినకుండా పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు కామ్రేడ్ బొల్గూరి కిరణ్ కుమార్ ను, రాష్ట్ర నాయకుడు కామ్రేడ్ నవీన్ కుమార్ ను అరెస్టు చేయడం, పోలీస్ స్టేషన్ కు తరలించడం దుర్మార్గమైన చర్యగా భవిస్తున్నామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి పిడిఎస్ యు నాయకులను ఎక్కడికక్కడ అక్రమంగా అరెస్టులు చేయడం చూస్తుంటే, రాష్ట్రంలో ఎమర్జెన్సీ రోజులను తలపిస్తున్నాయని, ఇది పాలకులకు ఏమాత్రం తగదని, ఈ పద్ధతి సరియైనది కాదని, ఈ పద్ధతిని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే మానుకోవాలని ప్రజాస్వామిక పద్ధతులలో నిరసనలకు, వాక్ స్వాతంత్రపు హక్కులకు, పౌర హక్కులకు, ప్రజాస్వామ్య విలువలకు భంగం కలిగించకుండా ప్రజాస్వామిక పద్ధతులలో పాలన కొనసాగించాలని కోరుతున్నామని అన్నారు. కావున ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తాము అనుసరిస్తున్న నిరంకుశ పద్ధతిని మానుకొని జరుగుతున్న ఈ తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో ఈనెల 25 తారీఖున అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న మొత్తం రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30% శాతం నిధులను కేటాయించాలని, యూనివర్సిటీలకు శాశ్వత వీసీ లను నియమించాలని, యూనివర్సిటీలకు సరిపడా నిధులు కేటాయించాలని, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ ను, ఫీజు రియంబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని, ప్రవేట్ యూనివర్సిటీల బిల్లును రద్దు చేయాలని, కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలను నియంత్రించాలని, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో, కళాశాలలో అధిక ఫీజులను నియంత్రిస్తూ చట్టం తీసుకురావాలని, ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిగా బలోపేతం చేయాలని, విద్యార్థులకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించాలని, నాణ్యమైన విద్యను అందించాలని దానికి ప్రభుత్వం చర్యలు వెంటనే చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. అక్రమంగా అరెస్టు చేసిన పిడిఎస్ యు నాయకులను వెంటనే బేషరత్తుగా విడుదల చేయాలని డిమాండ్ చేసారు.

## విద్యార్థుల రద్దీకి అనుగుణంగా

# బస్సులు నడపాలని డిమాండ్....





రాజంపేట, సూర్య మేజర్ న్యూస్, జూలై 24

రాజంపేట మండలం లింగయ్యపల్లి స్టేజి వద్ద గ్రామంలోనీ విద్యార్థులు బుధవారం ఉదయం ధర్నా చేపట్టారు. ఆర్టీసీ బస్సులను ఆపి రోడ్డుపై బ్యాగులు అడ్డంగా పెట్టి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ. రాజంపేట గ్రామం నుండి కొట్టలపల్లి లింగయ్య పల్లి చిన్న మల్లారెడ్డి సారంపల్లి విద్యార్థులకు బస్సులు లేకపోవడం వలన చాలా ఇబ్బంది పడవలసి వస్తుందని కావున పొద్దున 8.20 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు ప్రత్యేక బస్సులు వేయాలని డిపో మేనేజర్ కు విన్నపించారు. అలాగే గుండారం నుంచి వచ్చిన బస్సులు ప్రయాణికులతో నిండిపోతున్నాయని పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఎక్కేందుకు కనీసం చోటు ఉండడం లేదని, దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు వాపోయారు. బస్సుల సంఖ్య పెంచాలని కామారెడ్డి డిపో మేనేజర్ కు డిమాండ్ చేశారు. సమస్య పరిష్కరించేంత వరకు ధర్నా విరమించేది లేదని స్పష్టం చేశారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని విద్యార్థులను సముదాయించి ఆందోళనను విరమింప చేశారు.

# సాందీపని డిగ్రీ విద్యార్థులు సెమిస్టరు పరీక్షలలో ప్రభంజనం


జె. అక్షయ
9.72


కే. భవాని
9.84


యం. భాను రేఖ
9.84


డి. రచన
9.84

**కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జూలై 24**

తెలంగాణ యూనివర్సిటీ ప్రకటించిన సెమిస్టర్ -2 మరియు సెమిస్టర్-4 ఫలితాలలో సాందీపని డిగ్రీ విద్యార్థులు ప్రతిభ చాటారు. అత్యధిక ఉత్తీర్ణత శాతంతో పాటు అన్ని విభాగాలలో యూనివర్సిటీ టాపర్లుగా నిలిచారు. యం.ఎస్టి.డి.ఎస్ సెమిస్టర్-2 విభాగంలో డి. రచన 9.84, ఎన్.జడ్సి సెమిస్టర్-2 విభాగంలో కే .భవాని 9.84, యం.ఎస్టి.డి.ఎస్ సెమిస్టర్ -4 విభాగంలో ఏం. భాను రేఖ 9.84, జే . అక్షయ 9.72 జి.పి.ఏ సాధించి యూనివర్సిటీ టాపర్లు గా నిలిచారు . యూనివర్సిటీ టాపర్లను కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ ఆర్ హరిస్మరణ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ సాయిబాబు, అకడమిక్ ప్రిన్సిపల్ మనోజ్ కుమార్, అధ్యాపకులు మరియు విద్యార్థులు అభినందించారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

## ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రవి



**ఆర్మూర్ ప్రతినిధి, జూలై 24, సూర్య మేజర్ న్యూస్**

ప్రస్తుత వర్షాభావ కారణంగా ఎదురయ్యే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రవికుమార్ సూచించారు. బుధవారం ఆయన 'సూర్య' న్యూస్ తో మాట్లాడారు. టైఫాయిడ్, డయేరియా, మలేరియా, డెంగీ ఇతరత్రా వ్యాధులు ప్రభవిళ్లే ప్రమాదం ఉందన్నారు. దోమలు, ఈగలు ప్రబలకుండా ఉండేందుకు గాను ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. వర్షం నీటిని నిల్వ లేకుండా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. దగ్గు, దమ్ము వ్యాధి లక్షణాలు కలిగిన రోగులు అతి జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వర్షంభావం వల్ల ఈదురు గాలులు, చలి ఎక్కువగా ఉండే ప్రమాదం ఉందని, దీంతో ఆస్తమా రోగులు పలు రకాల ఇబ్బందులు పడకుండా చూసుకోవాలని చెప్పారు. రోగాల బారిన పడిన రోగులు సకాలంలో ఆసుపత్రికి వచ్చి ట్రీట్మెంట్ తీసుకోవాలని సూచించారు. ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో కుక్క కోతి కాటుకు మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. అదేవిధంగా పాముకాటు ఇంజక్షన్లు సైతం అందుబాటులో ఉన్నాయని వివరించారు. ప్రజలు తప్పనిసరిగా పరిసరాల పరిశుభ్రత తో పాటు వ్యక్తిగత శుభ్రత అవసరమని అన్నారు. ఈ సందర్భంగా భీమ్ గల్ ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ బల్వీర్ సింగ్, డాక్టర్ రామ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# సేల్స్ ఆఫీసర్లపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలి.



**బోధన్, జూలై 24, సూర్య మేజర్ న్యూస్**

నిజామాబాద్ జిల్లా బోధన్ పెగడపల్లి రోడ్డులో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బాంక్ డీలర్ ను 30 వేయిల రూపాయాలు డిమాండ్ చేసిన నవరత్న సేల్స్ ఆఫీసర్లు రాజేష్ మరియు క్రాంతి పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని తెలంగాణా రాష్ట్ర ఫౌండర్ ప్రెసిడెంట్ దినేష్ రెడ్డి హెచ్చరించారు. ఉమ్మడి జిల్లాల పెట్రోల్ బంక్ ప్రోపరేటర్లు పాల్గొని రెండురోజుల్లో ఇద్దరు అధికారులపై మంత్రుత్వ శాఖ జోక్యం చేసుకొని ఉద్యోగం నుండి తొలగించకుంటే అన్ని పెట్రోల్ బంకులు బంద్ చేస్తామని డిమాండ్ చేశారు. ఈనెల జులై 20 నాడు ఉదయం 10 గంటల సమయంలో పెగడపల్లి రోడ్డు ఇండియన్ ఆయిల్ బాంక్ ఛేకింగ్ కు వచ్చిన సేల్స్ ఆఫీసర్లు క్షుణ్ణంగా పరిశీలించి పిదప ఆన్లైన్ లో డెన్సీటీ రికార్డ్ చేసిన, మన్వాల్ గా చేయలేదని టార్గెట్ చేసి పెట్రోల్ బంక్ ను సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్ గుప్త, శశి భూషణ్, వెంకట రమణ, ఇయా ఖాన్, సలీమ్, విష్ణు, రాకేష్, శ్రీలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పోచమ్మ తల్లికి బోనాలు.

**ఎడపల్లి, జూలై 24, సూర్య మేజర్ న్యూస్**

ఎడపల్లి మండలము లోని బాపునగర్ గ్రామంలో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో బుదవారం అత్యంత నియమనిష్టలతో పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు. బోనాల పండుగ సందర్భంగా గ్రామస్తులు డప్పువాయిద్యాలతో పోచమ్మ గుడి వద్దకు వెళ్లి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా రంజిత్ మాట్లాడుతూ., గ్రామ ప్రజలు తమ గ్రామాన్ని సుభిక్షంగా ఉంచాలని పోచమ్మ తల్లిని వేడుకున్నారు. గ్రామంలో గ్రామస్తులు ఆయు రారోగ్యాలతో, పాడి పంటలు సమృద్ధిగా పండాలని కోరుతూ ప్రతి ఏటా తమ గ్రామంలో పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించుకోవడం జరుగుతుందని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో రంజిత్, రాము,రాజ్ కుమార్,స్వామి, కిషోర్, నర్సింలు, శేఖర్, వెంకటి, శివ, సంజీవ్ కుమార్, రాజశేఖర్, పోచయ్య, లింగం, సింహాద్రి, మూర్తి, గ్రామస్తులు, గ్రామపెద్దలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



# మాజీ సర్పంచ్ లకు రావలసిన బిల్లులు చెల్లించాలి.

**బిక్కనూర్, జూలై 24, సూర్య మేజర్ న్యూస్**

మాజీ సర్పంచ్లకు రావలసిన బిల్లులను వెంటనే చెల్లించాలని, జిల్లా సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు గుడిసె రాములు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. తాము సర్పంచులు గా ఉన్నప్పుడు గ్రామాలలో సొంత డబ్బులతో పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి గ్రామ సచివాలయంలో సుమారు రెండు లక్షల రూపాయల వరకు పనులు చేయడం జరిగిందని చెప్పారు. ఇప్పటివరకు ప్రభుత్వం తమకు రావలసిన బిల్లులు చెల్లించకపోవడంతో కొంతమంది మాజీ సర్పంచులు అప్పుల బాధతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి తమకు రావలసిన బిల్లులు ఇప్పించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 20 కోట్ల రూపాయల వరకు తమకు రావాల్సి ఉన్నాయని చెప్పారు. బిల్లులు చెల్లించకపోతే ఆత్మహత్యలు చేసుకోవలసి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



# దేశీయ క్రీడలను ప్రోత్సహించాలి

**గాంధారి,జూలై 24, సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ పాఠశాలలలో దేశియ క్రీడలను ప్రోత్సహించాలని గాంధారి మండలం పేట్ సంగెం వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మణ్ రాథోడ్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన దేశీయ క్రీడల ప్రోత్సహ కార్యక్రమం అయిన శిక్ష సప్తహ కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు పాఠశాలలో విద్యార్థులతో దేశీయ క్రీడలను నిర్వహించారు. ఇందులో భాగంగా దేశీయ క్రీడలైన్ తిక్కుడు బిళ్ళ, అష్టచెమ్మ, వెన్నెల కుప్పలు, చెండాట, ఉప్పు తెచ్చే అట, పచ్చిస్, చిపిరి పుల్ల అట, నాలుగు స్తంబాల అట, కుంటుడాటా, సలకాలట, చిర్ర గొనె, కుంటి కాళ్ళు, రాజు మంత్రి, కళ్ళగాంతలు, చెమ్మ చెక్క, కచ్చకాయలాట వంటి ఆటలను విద్యార్థులతో ఆడించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కుమార స్వామి మాట్లాడుతూ దేశీయ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగించడమే కాకుండా విద్యార్థుల శారీరక దృఢత్వాన్ని పెంపోందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




